విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం
శ్రీ సత్యసాయి
5
బుధవారం 31 డిసెంబర్ 2025

# పోలీస్ స్టేషన్లను కూడా పీపీపీ విధానంలోకి మార్చావా..చంద్రబాబుగారు?

- అక్రమ కేసులపై నిలదీసినందుకు.. మరో 23మందిపై కేసులు పెట్టారు
- మేమేమైనా గుండాలమా, తీవ్రవాదులమా, సంఘవిద్రోహక శక్తులమా ...
- మీకు రెడ్ బుక్కు రాజ్యాంగం ఉంటే మాకు భారత రాజ్యాంగం ఉంది
- ప్రభుత్వం, పోలీసుల తీరుపై రమేష్ గౌడ్ ఆగ్రహం
- కేసులకు భయపడం.. ఒక అడుగు ముందుకే పడుతుంది
- నూతన సంవత్సరం నుంచి అయినా పోలీసులు మారాలి



అనంతపురం, డిసెంబర్ 30 (అనంత ప్రభ)
రాష్ట్రంలో పరిస్థితులను చూస్తుంటే.. ముఖ్యమంత్రి చంద్రబాబు పోలీస్ స్టేషన్లను కూడా పీపీపీ విధానంలో ప్రైవేట్ పరం చేసినట్టు ఉందని.. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, బీసీ విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ అన్నారు. అనంతపురం నగరంలోని టూటౌన్ పోలీస్ స్టేషన్ వద్ద నిరసన తెలిపిన వైసీపీ నాయకులపై అక్రమ కేసులు పెట్టడం మీద ఆయన తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా పార్టీ కార్యాలయంలో వైసీపీ నాయకులు, న్యాయ విభాగం నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ గుల్జార్ పేటలో రోడ్డు విస్తరణలో టీడీపీ జెండా దిమ్మెను తొలగిస్తే.. అక్కడున్న వైసీపీ కార్పొరేటర్ కుమారుడు దాదును స్టేషన్ కు తీసుకెళ్లారన్నారు. దీనిపై దాదు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తే.. వైసీపీ ముఖ్యనాయకులంతా పోలీస్ స్టేషన్ వద్దకు వెళ్లామన్నారు. పోలీసులు స్టేషన్ లోకి రానివ్వకపోవడంతో అక్కడే బైఠాయించి నిరసన తెలిపామన్నారు. ఈక్రమంలో సీఐలు వ్యవహరించిన తీరుపై మీద ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఒకరేమో కాల్చిపారేస్తాం నాకొడకా అంటారని.. ఇంకొకరేమో 200మందిని దించుతామంటారని.. అసలు వారు ఎందుకలా వ్యవహరిస్తున్నారో వారికైనా అర్థమవుతోందా అని ప్రశ్నించారు. పైగా దీని గురించి మాట్లాడినందుకు నాతో పాటు మరో 23మంది ముఖ్య నాయకులపై కేసులు పెట్టారన్నారు. అసలు మేమేమైనా రౌడీలు, సంఘ విద్రోహశక్తులమా అని ఆయన నిలదీశారు. విద్యార్థి దశ నుంచి అనేక పోరాటాలు చేశామని.. ఢిల్లీలో కూడా నిరసన తెలిపామన్నారు. కానీ ఏ రోజు పోలీసులు ఇలా వ్యవహరించలేదన్నారు. ఈ సంఘటనలో ఎందుకు కేసులు నమోదు చేశారు..దాదును ఎందుకు అదుపులోకి తీసుకున్నారన్నది పోలీసులు చెప్పి ఉంటే అసలు వివాదమే ఉండేది కాదన్నారు. అలా చేయకుండా అసలు మేము పోలీస్ స్టేషన్ వద్దకు రావడమే తప్పు అన్న విధంగా వ్యవహరించారన్నారు. రాష్ట్రంలో పోలీస్ స్టేషన్లు ఏమైనా ప్రైవేటు పరం చేశారా అని రమేష్ గౌడ్ ప్రశ్నించారు. పోలీస్ స్టేషన్లు ఉన్నదే ప్రజల కోసమని.. అన్యాయం జరిగినప్పుడు పోలీస్ స్టేషన్లకే వస్తారన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే అర్థం ఇదేనేమో చెప్పాలన్నారు. నగరంలో టీడీపీ నేతలు విచ్చలవిడిగా సినిమాలు విడుదలయ్యాయని ఆటోలు, బైక్ లతో ర్యాలీలు నిర్వహిస్తుంటే.. వారికి వర్తించని 30యాక్ట్ మాకు మాత్రమే వర్తిస్తుందా అని ప్రశ్నించారు. మా పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా కొందరు అభిమానులు పొట్టేళ్లు కొడితే.. దాని గురించి ఏకంగా హోం మంత్రి వరకు స్పందిస్తూ అక్రమ కేసులు పెట్టడం, రోడ్ల పై ఊరేగించడం ఏంటన్నారు. బాలక్రిష్ణ సినిమాల విడుదల సమయంలోనూ, ధర్మవరం వంటి ప్రాంతాల్లో ఊరేగింపుల్లో వేట కొడవళ్లు పట్టుకుని పొట్టేళ్లు కొడితే మీకు కనబడలేదా అని పోలీసుల్ని నిలదీశారు. బాలక్రిష్ణ కటౌట్ కి ఏకంగా పొట్టేళ్ల తలలు వేలాడిసింది వీరికి కనిపించడం లేదన్నారు. పోలీస్ వ్యవస్థ ఇంత దిగజారి వ్యవహరిస్తే.. భవిష్యత్ లో వారిపై పడే మచ్చ, అపకీర్తి ఎప్పటికీ పోదన్నారు. మీరు మాపై అక్రమ కేసులు పెడుతుంటే భయపడి వెనక్కు తగ్గుతామనుకోవద్దని.. మాది ఒక్క అడుగు ముందుకే పడుతుందన్నారు. కనీసం నూతన సంవత్సరం నుంచి అయినా పోలీసులు పనితీరు మారాలని.. న్యాయం వైపు నిలబడి చట్ట ప్రకారం పని చేయాలని రమేష్ గౌడ్ సూచించారు...

పోలీసులు కూడా కేసులు ఎదుర్కొక తప్పదు.. న్యాయవాది ఉమాపతి

వైసీపీ నాయకులపై అక్రమ కేసులు పెడుతున్న పోలీసులు సైతం కేసులు ఎదుర్కోక తప్పదని వైసీపీ న్యాయ విభాగం నాయకుడు, న్యాయవాది ఉమాపతి అన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా వైసీపీ నాయకులు ఆనందంతో పొట్టేళ్లు కొడితే దానిపై కూడా కేసులు పెట్టారన్నారు. వాస్తవంగా ఆ రోజు జన అభిమానం చూసి భయపడి.. అందర్నీ భయభ్రాంతులకు గురి చేసేందుకే ఇలాంటి కేసులు పెట్టారన్నారు. అసలు ఆర్మ్స్ యాక్ట్ ఎందుకు పెడుతారో పోలీసులు సమాధానం చెప్పాలన్నారు. పొట్టెళ్లను కొడవళ్లతో నరికితేనే ఈ సెక్షన్ ఉపయోగిస్తే.. జాతర్లు జరిగినప్పుడు కూడా అందరిపై కేసులు పెట్టాల్సి ఉంటుందన్నారు. లెజెండ్ సినిమా సమయంలో వందల మంది అభిమానుల సమక్షంలో పొట్టేళ్లు కొట్టి.. వాటి తలలతో బాలక్రిష్ణ కటౌట్ కి హారం కూడా వేశారన్నారు. ధర్మవరంలో మంత్రి సత్యకుమార్, శ్రీరామ్ ను ఊరేగిస్తున్నప్పుడు వందలాది మంది జనం మధ్య పొట్టేళ్ల తలలు నరికారన్నారు. మరి వాటన్నింటిమీద కేసులు పెట్టారా అని ప్రశ్నించారు. గుల్జార్ పేటలో టీడీపీ కాంట్రాక్టర్ అక్కడ రోడ్డు వేసే క్రమంలో జెండా దిమ్మెను తొలగించారని.. వైసీపీ నాయకుడు దాదు అక్కడ కేవలం నిల్చుని ఉన్నాడన్నారు. మరి అలాంటి వ్యక్తిపై కేసులు పెడుతారని ప్రశ్నించారు. వైసీపీ నాయకులు నిరసన చేస్తుంటే సీఐలు వాడిన భాష ఏంటనని నిలదీశారు. 23మంది పై నాన్ బెయిలబుల్ కేసులు పెట్టారని.. వీటన్నింటికీ భయపడేది లేదన్నారు. ఇప్పుడు కీలక నాయకులందరి మీద కేసులు పెడితే మున్సిపల్ ఎన్నికల సమయంలో వారిని బైండ్ ఓవర్ చేసి బయటకు రాకుండా చేయవచ్చునే కుట్ర ఇందులో ఉందన్నారు. ఇలాంటి అక్రమ కేసులను ఎదుర్కొంటామని.. అలాగే పోలీసులపై కూడా కేసులు పెట్టి.. కోర్టుకు రప్పిస్తామని ఉమాపతి అన్నారు...

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు లీగల్ సెల్ సీనియర్ న్యాయవాదులు ఉమాపతి, నాగన్న , రాజశేఖర్, యాదవ్ వై.యస్.ఆర్.సి.పి బీసీ సెల్ బెస్త వెంకటేశులు ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి లబ్బే రాఘవ, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి తాడిమర్రి నరేంద్ర, సాకే విక్రం, వెంకటేష్, మోహన్, గణేష్ వై.యస్.ఆర్.సి.పి జిల్లా యువజన సెక్రెటరీ హీదయ్ తుల్లా, దూదు తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ కార్యకర్తలకు ప్రతిభ ప్రశంసా పత్రాలు అందజేసిన తెదేపా నాయకులు



ధర్మవరం, డిసెంబర్ 30 (అనంత ప్రభ)
రాష్ట్ర తెలుగుదేశంపార్టీ ఆదేశించిన టాస్క్ ను పూర్తి చేయడంలో ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ నాయకులు కార్యకర్తలు రికార్డ్ సృష్టించారు. ఈ సందర్భంగా పార్టీ కోసం విశేషంగా కృషిచేసిన కార్యకర్తలను గుర్తించిన అధిష్టానం ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా 135 మంది యూనిట్ ఇన్చార్జులు, బూత్ కన్వీనర్ల కు చంద్రబాబు,నారా లోకేష్ ఫోటోలతో ఉన్న ప్రశంసా పత్రాల మెమొంటోలను తెదేపా నాయకులు ధర్మవరం పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అందజేశారు ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలోనే ధర్మవరం నియోజకవర్గానికి ప్రత్యేకమైన గుర్తింపు ఉందని తెదేపాకు కంచుకోట ప్రాంతాలైన కొన్ని నియోజకవర్గాలలో ధర్మవరం ఒకటని, ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎప్పటికీ కొదవ ఉండదని తెదేపా నాయకులు తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీ ఆదేశించిన కార్యక్రమాలు అన్నింటిని నిర్దేశిత సమయంలో పార్టీ ఇచ్చిన టాస్కులను పూర్తిస్థాయిలో పార్టీ యాప్ లో అప్లోడ్ చేసిన యూనిట్ ఇన్చార్జిలకు బూత్ కన్వీనర్లకు రాష్ట్ర పార్టీ గుర్తించి ప్రశంసా పత్రాలను పంపిందని వాటిని ఈరోజు కష్టపడిన కార్యకర్తలకు అందజేయడం జరిగిందని తెదేపా నాయకులు తెలియజేశారు. (ఉత్తమ కార్యకర్త)అవార్డులు అందుకున్న తెదేపా నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ ఉత్తమ ప్రతిభా ప్రశంసా పత్రం రావడం ఆనందదాయకంగా ఉందని కష్టపడ్డ కార్యకర్తలను తెదేపా నాయకత్వం గుర్తించడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా అవార్డు అందుకున్న నాయకులు,కార్యకర్తలు అన్నారు. నారా చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలో, యువ నాయకుడు నారా లోకేష్ గారి ప్రోద్బలంతో గతంలో ఎన్నడూ లేనివిధంగా ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా 72 వేల సభ్యత్వాలు నమోదుచేసి రికార్డు సృష్టించామని పరిటాల శ్రీరామ్ గారి నాయకత్వంలో ధర్మవరం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని మరెంత బలోపేతం చేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండాను నియోజకవర్గ వ్యాప్తంగా రెపరెపలాడిస్తామని ఈ సందర్భంగా(ఉత్తమ కార్యకర్త)అవార్డులు అందుకున్న తెదేపా నాయకులు,కార్యకర్తలు తెలియజేశారు

## తిరుమల ఎ ముక్కోటి ఏకాదశి ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీవారిని కుటుంబ సమేతంగా దర్శించిన మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, డిసెంబర్ 30 (అనంత ప్రభ)
ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉరవకొండ శాసనసభ్యులు, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీ పయ్యావుల కేశవ్ గారు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని ఈ రోజు కుటుంబ సమేతంగా భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.

వైకుంఠ ఏకాదశి అనే అత్యంత పవిత్రమైన రోజున తిరుమల ఆలయానికి విచ్చేసిన మంత్రి పయ్యావుల కేశవ్ గారు శ్రీవారి ఉత్తర ద్వారం గుండా దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి మొక్కులు చెల్లించుకున్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, ఉరవకొండ నియోజకవర్గంతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని శ్రీవారిని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు మంత్రి తెలిపారు.

మంత్రి గారి దర్శనం సందర్భంగా ఆలయ ప్రాంగణం




భక్తులతో కిటకిటలాడింది. భక్తుల సౌకర్యార్థం ఆలయ అధికారులు క్యూ లైన్లు, తాగునీరు, ప్రసాద పంపిణీ తదితర విస్తృత ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ గట్టి బందోబస్తు ఏర్పాటు చేసింది.

ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ గారి కుటుంబ సమేత దర్శనం భక్తుల్లో ప్రత్యేక ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపిందని భక్తులు తెలిపారు

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయం ఉపసంహరించుకోవాలని శింగనమల తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా

శింగనమల, డిసెంబర్ 30 (అనంత ప్రభ)
సింగనమల సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో గౌతు మెడికల్ కాలేజీ ప్రైవేట్ పరాన్ని నిర్ణయం ఉపసంహరించుకోవాలని తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టడం జరిగినది.
సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు రామాంజనేయులు మాట్లాడుతూ!

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీలు పిపిపి ప్రైవేట్ పరం చేయాలనే తీసుకున్న నిర్ణయం ఉపసంహరించుకోవాలి, ప్రభుత్వ ఆస్తులను డెవలప్మెంట్ చేయాల్సింది పోయి ఇలా ప్రభుత్వం మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరం చేయడం కుటుమి ప్రభుత్వానికి ఎంతవరకు సమంజసం, రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి రాష్ట్రం విభజన జరిగిన సందర్భముగా
కేంద్రం 84,వేల 40 కోట్ల రూ " వెచ్చించి 17 మెడికల్ కాలేజీలు 60 శాతం కేంద్రం నిధులు 40 శాతం రాష్ట్ర నిధులతో ఆంధ్ర రాష్ట్రాన్ని కేటాయించడం జరిగింది.
అందులో గత ప్రభుత్వం రాష్ట్ర కింద1550 కోట్ల రూ " ఖర్చుచేసి దాదాపు 75% పూర్తిచేచింది, ఒక ఆరు ఏడు వేల కోట్లు రూ " రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తే మెడికల్ కాలేజీలు పూర్తి అవుతాయి, కానీ రాష్ట్ర ప్రభుత్వం వారి రాజకీయ లబ్ధి కోసం వారి పీనామి వారికి 33 ప్లస్ 33 సంవత్సరాలు 66 సంవత్సరాలు



ప్రభుత్వం స్థలము, ప్రభుత్వ ఉద్యోగస్తులు, అన్ని ప్రభుత్వం ఇస్తూ సంపద చేకూర్చే విధంగా చేయడం మంచి పద్ధతి కాదు. కావున రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రభుత్వ ఆధీనంలోనే ఉంచే విధంగా చేపట్టాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ద్వారా మీ ద్వారా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం.
పాల్గొన్నవారు:-
లక్ష్మి రంగయ్య, సూరి, శ్రీరాములు, శ్రీనా, భాష, రామాంజినేయులు, బోయ, నాగముని, స్వర్ణగప్ప, ఆదినారాయణ, శంకర్ ఆదిలాష్మీ, రమాదేవి, రామాంజినమ్మ, సుంకమ్మ శ్రీదేవి, లక్ష్మీదేవి తదితరులు

## విద్యార్థి భౌతికాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన పుట్టపర్తి ఎమ్మెల్యే

కొత్తచెరువు, డిసెంబర్ 30 (అనంత ప్రభ)
కొత్త చెరువు మండలం మీర్జాపురానికి చెందిన ఎస్టీ వర్గానికి చెందిన హనుమంతు కుమారుడు తలమర్ల ప్రభుత్వ పాఠశాలలో 10 వతరగతి చదివే విద్యార్థి చరణ్ (15) సమీపంలోని బహిర్భూమికి వెళ్లి అక్కడే ఉన్న బావిలో పడి మృతి చెందారు. ఈ మరణ వార్త తెలుసుకున్న పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి బావిలో పడిన విద్యార్థి చరణ్ మృతదేహాన్ని తక్షణం వెలికి తీయాలని స్థానిక పోలీసులకు ,ప్రభుత్వ అధికారులకు సూచించారు. బావిలో పడిన విద్యార్థి మృతదేహాన్ని
తీయడానికి పోలీసులు మోటార్ల సహాయంతో చరణ్ మృతదేహాన్ని బయటకి తీశారు. విద్యార్థి చరణ్ అంత్యక్రియలకు మంగళవారం పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా హాజరయ్యారు. చరణ్ భౌతికాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు చదువుకునే విద్యార్థి చరణ్ మృతి అత్యంత బాధాకరమని ఎమ్మెల్యే తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ తీవ్ర తీవ్ర విషాదానికి గురై కన్నీటిపర్యంతమైన తల్లిదండ్రులు హనుమంతు సాయమ్మను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఓదార్చారు. తల్లిదండ్రులకు ఆ దేవుడు కడుపుకోత మిగిల్చాడని ఎమ్మెల్యే తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. 10 వ తరగతి



చదివే విద్యార్థి చరణ్ ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందడం తనను తీవ్రంగా కలిచివేసిందని ఆవేదన వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తీవ్ర విచార వ్యక్తం చేశారు. ఆ కుటుంబానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రభుత్వపరంగా ఆ కుటుంబానికి అండగా ఉండి ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు కొత్తచెరువు మండల టిడిపి కన్వీనర్ వడ్డెర్ల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఒలిపి శ్రీనివాసులు ,రామకృష్ణ ,తలమర్ల సింగిల్ విండో అధ్యక్షులు గోపాల్ రెడ్డి, టీడీపీ సీన నాయకులు సాలెక్కగారి శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి ,సూరి , కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

AP 4PG 31 12 2025 wednesday qxp_Layout 1 30-12-2025 11:14 PM Page 2



## అగాపే వృద్ధాశ్రమంలో 1970, 75 బ్యాచ్ పూర్వ విద్యార్థుల అన్నదాన కార్యక్రమం



యాడికి, డిసెంబర్ 30 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1970, 75 సంవత్సరాల మధ్య చదువుకున్న పూర్వపు విద్యార్థులు 26 అక్టోబర్ 2025 వ తేదీన ఘనంగా గెట్ టు గెదర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ బ్యాచ్ విద్యార్థుల్లోని కొంతమంది సోమవారం మధ్యాహ్నం అగాపే వృద్ధాశ్రమంలో ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్ ఆధ్వర్యంలో వృద్ధులకు భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు వై. వెంకటేశ్వర్లు, సి. మహబూబ్ బాషా, ఎల్. నల్లప్ప, జె. సత్యనారాయణ, బి. మంజుల, ఉమామహేశ్వరి, చింతా వెంకటయ్య తదితరులు పాల్గొని సేవాభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తమ విద్యాభ్యాస కాలంలో నేర్చుకున్న విలువలను సామాజిక సేవ రూపంలో కొనసాగించడం సంతోషకరమని తెలిపారు. వృద్ధాశ్రమ నిర్వాహకులు పూర్వపు విద్యార్థుల సేవా కార్యక్రమాన్ని అభినందించారు.

## తాత బాటలో మనవడు



యాడికి, డిసెంబర్ 30 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రానికి చెందిన గంగవరం శ్రీరాములు శెట్టి మనవడు రాజశేఖర్ కుమారుడు జీఎస్టీ రవి ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని యాడికి మండలం చింతలాయపల్లె గ్రామ సమీపంలోని శ్రీ లక్ష్మీ కొత్త వెంకటరమణ స్వామి దేవస్థానం అభివృద్ధికి ఉదారంగా విరాళం అందజేశారు. దేవస్థానంలో ధ్వజస్తంభ నిర్మాణం మరియు ఆలయ అభివృద్ధి కోసం రూ. 1,23,456 లను ముక్కోటి ఏకాదశి రోజున ఆలయ కమిటీకి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జీఎస్టీ రవి మాట్లాడుతూ తన జేజ-య్య (గ్రాండ్ ఫాదర్) గంగవరం శ్రీరాములు శెట్టి కొత్త రాయుడు స్వామికి భక్తుడని, అనేక సంవత్సరాల పాటు స్వామివారి సేవలో పాల్గొంటూ శిథిలావస్థలో ఉన్న ఆలయ సత్రాలను, ఆలయం ముందర ఉన్న పెద్ద గుంతలను పూడిపించి దేవస్థాన అభివృద్ధికి విశేషంగా సహకరించారని గుర్తు చేశారు. వారి జ్ఞాపకార్థంగా కొత్త రాయుడు స్వామి అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామిగా నిలుస్తూ ఈ విరాళం అందజేశానని తెలిపారు. అదేవిధంగా భవిష్యత్తులో తన మిత్రులు జీఎస్టీ క్లైంట్లు మరియు సభ్యులతో కలిసి దేవస్థాన అభివృద్ధికి మరింత మొత్తంలో విరాళాలు సమకూర్చేందుకు కృషి చేస్తానని జీఎస్టీ రవి తెలిపారు . ఈ సహకారాన్ని ఆలయ కమిటీ సభ్యులు అభినందిస్తూ, భక్తుల సహకారంతో దేవస్థానం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు

## న్యూ ఇయర్ వేడుకల పేరుతో చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు - యాడికి సీఐ శ్రీనివాసులు హెచ్చరిక



యాడికి, డిసెంబర్ 30 (అనంత ప్రభ)
నూతన సంవత్సర వేడుకల పేరుతో చట్టాన్ని అతిక్రమిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగించేలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని యాడికి సీఐ శ్రీనివాసులు స్పష్టం చేశారు. న్యూ ఇయర్ వేడుకలు సురక్షితంగా జరగాలన్నదే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. కొత్త సంవత్సరం వేడుకలు అని రోడ్లపైకి వచ్చి మద్యం సేవించడం, ద్విచక్ర వాహనాలతో అతి వేగంగా తిరగడం, మద్యం మత్తులో ప్రజలకు అసౌకర్యం కలిగించేలా ప్రవర్తించడం వంటి చర్యలను ఏమాత్రం సహించబోమని సీఐ హెచ్చరించారు. నిబంధనలను అతిక్రమిస్తూ మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న యువకులు గుర్తించబడితే కేసులు నమోదు చేయడంతో పాటు వాహనాలను స్వాధీనం చేసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. న్యూ ఇయర్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా మండలం అంతటా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కొత్త సంవత్సర వేడుకల ఆనందం క్షణికమని, చిన్న నిర్లక్ష్యం వల్ల అమూల్యమైన ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని సీఐ హెచ్చరించారు.
యువతతో పాటు వారి తల్లిదండ్రులు కూడా ఈ విషయాన్ని గమనించి పోలీస్ శాఖ సూచించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సురక్షితంగా నూతన సంవత్సరాన్ని స్వాగతించాలంటూ సీఐ శ్రీనివాసులు యాడికి మండల ప్రజలకు సూచిస్తూ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు

## పదవ తరగతి ప్రతిభావంతులకు పూర్వ విద్యార్థుల ప్రోత్సాహక బహుమతులు

యాడికి, డిసెంబర్ 30 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1970 – 75 సంవత్సరాల మధ్య చదువుకున్న పూర్వ విద్యార్థులు సామాజిక సేవలో భాగంగా యాడికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రోత్సాహం అందించనున్నారు. 2026 మార్చిలో జరిగే పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రథమ బహుమతిగా రూ. 5,116, ద్వితీయ బహుమతిగా రూ. 3,116, తృతీయ బహుమతిగా రూ. 2,116లను అందజేయనున్నట్లు పూర్వ విద్యార్థులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ కష్టపడి చదివి మంచి ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వై. వెంకటేశ్వర్లు, సి. మహబూబ్ బాషా, ఎల్. నల్లప్ప, జె. సత్యనారాయణ, లింగం చంద్రశేఖర్, దాసరి కృష్ణ, చింతా వెంకటయ్య, మంజులమ్మ, ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నార

## రైల్వే క్రాసింగ్ గేట్ మూసివేత

యాడికి, డిసెంబర్ 30 (అనంత ప్రభ)
యాడికి మండలము రాయలచెరువు రైల్వే క్రాసింగ్ గేట్ నెం. 171 వద్ద అత్యవసర మరమ్మత్తులు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. రైల్వే లెవల్ క్రాసింగ్ గేట్‌కు రోడ్డు, ట్రాక్ నిర్వహణ పనులు చేయాల్సి ఉండటంతో జనవరి 2 నుంచి జనవరి 6 వరకు (మొత్తం ఐదు రోజులు) రోడ్డు ట్రాఫిక్‌ను పూర్తిగా మూసివేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కాలంలో వాహనదారులు రాయలచెరువు, వేములపాడు, పెద్దపేట బైపాస్ రోడ్ ద్వారా ప్రయాణించాలని సీనియర్ సెక్షన్ ఇంజనీర్ కార్యాలయం సూచించినట్లు యాడికి తహసీల్దార్ ప్రతాప్ రెడ్డి తెలిపారు. ప్రజలు సహకరించి ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించుకోవాలని, పనులు సకాలంలో పూర్తి చేయడానికి సహాయపడాలని అధికారులు కోరారు

## రీసర్వే ప్రాజెక్ట్ పనులు ప్రారంభం




యాడికి, డిసెంబర్ 30 (అనంత ప్రభ)
భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రీసర్వే ప్రాజెక్ట్ కార్యక్రమంలో భాగంగా యాడికి మండలంలోని గుడిపాడు, నిట్టూరు గ్రామాలలో రీసర్వే పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మంగళవారం ఉదయం గుడిపాడు గ్రామంలో, మధ్యాహ్నం నిట్టూరు గ్రామంలో ర్యాలీలు నిర్వహించి, అనంతరం గ్రామ సచివాలయాలలో గ్రామ సభలు నిర్వహించారు. రీసర్వే ప్రక్రియ, భూ కొలతలు, రికార్డు సవరణలపై రైతులు, ప్రజలకు అధికారులు అవగాహన కల్పించారు. ఈ అవకాశాన్ని రైతులు పూర్తిగా వినియోగించుకోవాలని యాడికి తహశీల్దార్ ప్రతాప్ రెడ్డి సూచించారు. తమ భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించుకోవాలంటే, అధికారులు సూచించిన తేదీ, సమయాల్లో తమ పొలాల వద్దకు హాజరై సర్వేకు సహకరించాలన్నారు. భూముల కొలతలు, రికార్డుల నమోదు సక్రమంగా జరగేందుకు రైతుల భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌డీటీ విజయ్, మండల సర్వేయర్ శేషసాయి, వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లు, గ్రామ నాయకులు, సచివాలయ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు



యాడికి, డిసెంబర్ 30 (అనంత ప్రభ)
ముక్కోటి దేవతల అనుగ్రహాన్ని ప్రసాదించే పవిత్రమైన వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని యాడికి మండలంలోని పలు వైష్ణవ ఆలయాలు ముస్తాబయ్యాయి. యాడికి మండల కేంద్రంలోని శ్రీ శివ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉత్తర ద్వార దర్శనాన్ని ఏర్పాటు చేయగా, భక్తులు ఉదయం నుంచే క్యూలైన్లలో నిలబడి స్వామివారిని దర్శించుకుని పుణ్యఫలం పొందారు. ఆలయ ప్రాంగణం విద్యుత్ దీపాలు, పుష్పాల అలంకరణతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సమగ్ర ఏర్పాట్లు చేపట్టారు. ఆర్యవైశ్య సభ్యులు భూపాలం ఫ్యామిలీ ఆధ్వర్యంలో దాదాపు 4000 మంది భక్తులకు తీర్థప్రసాదాల పంపిణీ చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా యాడికి సిఐ శ్రీనివాసులు తన సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు

## సిద్ధరాంపురంలో నీరు తో కుంటలు నింపేందుకు సర్వే నిర్వహించిన ఇరిగేషన్ అధికారులు



ఆత్మకూరు, డిసెంబర్ 30 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండలం పి. సిద్ధరాంపురం గ్రామంలో మంగళవారం రోజున ఇరిగేషన్ అధికారులు తెదేపా హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధితో కలిసి నీటి కుంట నిలువలను పరిశీలించారు. హంద్రీనీవా ఫేస్ 2 ప్యాకేజ్ 1 సమీపంలో పి.సిద్ధరాంపురం గ్రామానికి చెందిన 1500 ఎకరాలు ఉద్యానవన శాఖ పంటలతో సాగు చేశారు. అయితే హంద్రీనీవాకాలవ కు లైనింగ్ వేయడంతో భూగర్భ జలాలు అడగంటీ పోకుండా నీటి కుంటలను పుష్కలంగా నీటితో నింపి భూగర్భ జలాలు పెంచేందుకు తద్వారా భూగర్భ జలాలు పెరిగి రైతులు వేసుకున్న పంటలు సస్యశ్యామలంగా ఉండేందుకు చర్యలు చేపట్టాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ రైతులను కలుపుకొని విజయవాడలో నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ను మర్యాదపూర్వకంగా కలిసి సమస్యను తెలిపారు. అందుకు నీటి వరదల శాఖ మంత్రి వెంటనే స్పందించి రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకుంటామని హంద్రీనీవా సమీపంలోని కుంటలు నింపడంతో పాటు 30 ఎకరాలలో చెరువు ఏర్పాటు చేసి రైతులకు పొలాలు ఎండిపోకుండా భూగర్భ జలాలను పెరిగేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. అందులో భాగంగా మంగళవారం హంద్రీ నీవా ఫేస్ టు ఇరిగేషన్ ఇంజనీర్ల కళాందర్, సుధాకర్ ఇద్దరు కలిసి నీటి కుంటలు నీరు ఎంత సామర్థ్యం పట్టుకుంటాయని కుంటలను సర్వే చేశారు, రైతులు దిగాలు చెందొద్దని నివేదికను ప్రభుత్వానికి పంపిస్తామని ఇరిగేషన్ అధికారులు తెలిపారు. ప్రభుత్వ అనుమతులు వచ్చిన వెంటనే కుంటలకు నీరు సరఫరా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ అధికారి ప్రతినిధి శశాంక్ బాబు, సిద్దరాంపురం రైతులు సురేష్, శ్రీనివాసులు, వన్నూరప్ప ముత్యాలు తదితరులు పాల్గొన్నారు

## నూతన సంవత్సరం వేడుకల్లో శాంతి భద్రతలు పాటించాలి డ్రంక్ అండ్ డ్రైవ్ పై కఠినచర్యలు - పోలీసుల హెచ్చరిక



ఉరవకొండ, డిసెంబర్ 30 (అనంత ప్రభ)
ఉరవకొండ మండల ప్రజలకు, ముఖ్యంగా యువతకు ఉరవకొండ పోలీస్ శాఖ ముఖ్య గమనిక జారీ చేసింది. నూతన సంవత్సరం వేడుకలను శాంతియుతంగా, చట్టానికి లోబడి జరుపుకోవాలని ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఉరవకొండ విజ్ఞప్తి చేశారు.
వేడుకల పేరుతో ఎలాంటి అల్లర్లు, అసాంఘిక చర్యలు చేయరాదని, ముఖ్యంగా మద్యం సేవించి మోటార్ సైకిళ్లు నడపకూడదని హెచ్చరించారు.
ఈ నేపథ్యంలో 31-12-2025 రాత్రి సమ-యంలో ఉరవకొండ పట్టణంలోని పలు ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తనిఖీల సమ-యంలో మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడితే, సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరుస్తామని పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం వారం రోజుల జైలు శిక్ష లేదా రూ. 10,000 (పదివేల రూపాయలు) జరిమానా విధించే అవకాశం ఉందని స్పష్టం చేశారు.
తల్లిదండ్రులకు ప్రత్యేక సూచన
నూతన సంవత్సరం వేడుకల కోసం స్పోర్ట్స్ బైకులను పిల్లలకు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు పోలీసులు ప్రత్యేకంగా సూచించారు. యువత భద్రతే లక్ష్యంగా ఈ చర్యలు చేపడుతున్నామని తెలిపారు.
చట్టాన్ని గౌరవిస్తూ, అందరూ సహకరించాలని పోలీస్ శాఖ కోరింది. శాంతియుతంగా నూతన సంవత్సరాన్ని స్వాగతిద్దామని పిలుపునిచ్చారు.

## అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



అనంతపురం, డిసెంబర్ 30 (అనంత ప్రభ)
రాష్ట్రంలో ప్రతి పేదవాడికి విద్యా, వైద్యం అందాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. 22వ విడత కింద మొత్తం 31 మంది లబ్ధిదారులకు 21లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ లేనివిధంగా అర్బన్ నియోజకవర్గంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఏడాదిన్నరలోనే 400 మందికి 4కోట్ల రూపాయల మేర సీఎంఆర్ఎఫ్ కింద సాయం అందిందన్నారు. ఇందులో మైనార్టీలకు అత్యధిక శాతం సాయం చేసినట్లు చెప్పారు. రాష్ట్రంలో ఏ ఒక్కరు కూడా వైద్యం అందలేదన్న అభిప్రాయం ఉండకూడదని.. అందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక పక్కా ప్రణాళికతో ముందుకు వెళుతున్నారన్నారు. ఒక స్పష్టమైన ప్రణాళికతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు

## రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల ఆదేశాలతో స్మశాన వాటికను పరిశీలించిన తెదేప నాయకులు



కూడేరు, డిసెంబర్ 30 (అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని చోళసముద్రం గ్రామపంచాయితీ నందు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాలతో రాష్ట్ర టిడిపి సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు సూచన మేరకు స్థానిక గ్రామపంచాయ-ుతీలోని మంగళవారం రోజున స్థానిక తెదేపా నాయకులు మరియు గ్రామ రెవెన్యూ అధికారి అందరూ కలిసి స్మశాన వాటికను పరిశీలించారు. స్మశాన వాటిక అధికారికంగా మరియు విశాలంగా అన్ని వసతులతో ఉండాలని అధిష్టానం ఆదేశాల మేరకు స్థానిక తేదేప నాయకులు గ్రామ రెవెన్యూ అధికారికి విన్నవించడంతో స్మశాన వాటికను పరిశీలించడం జరిగింది. అందుకు తెదేపా మండల కన్వీనర్ మురళి, స్థానిక సర్పంచ్ వడ్డే రమాదేవి భర్త రాజప్ప, వైస్ సర్పంచ్ శేఖర్, మాగం కేశన్న , నటరాజ్, స్వామి, వన్నూరప్ప, తిప్పయ్య స్వామి, గ్రామ ప్రజలు పయ్యావుల సోదరులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మురళి, మాగం కేసన్న , గ్రామ సర్పంచ్ వడ్డే రమాదేవి భర్త రాజు , వైస్ సర్పంచ్ శేఖర్ కార్యకర్తలు, ప్రజలు పాల్గొనడం జరిగింది.

## ముక్కోటి ఏకాదశి సందర్భంగా అంతర్గంగా శ్రీ చెన్నకేశవ స్వామికి ప్రత్యేక పూజలు



కూడేరు, డిసెంబర్ 30 (అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని అంతర్గంగా గ్రామంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా మంగళవారం రోజున గ్రామ ప్రజలు శ్రీ చెన్నకేశవ స్వామి వారికి భక్తిశ్రద్ధల నడుమ పెద్ద ఎత్తున అభిషేకలు, మంత్రోచ్ఛరణాల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని స్థానిక సర్పంచ్ ఓబులేసు,వారి కుమారుడు నరసింహులు వారి దంపతులు భక్తుశ్రద్ధలతో స్వామి దర్శించుకుని మొక్కులు తీర్చుకున్న అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. స్వామి వారి దర్శన నిమిత్తం మండల వ్యాప్తంగా భక్తులు శ్రీ చెన్నకేశవ స్వామి సన్నిధికి చేరుకొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా ఆలయ ప్రాంగణంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## జల్లిపల్లి లో రైతు ట్రాక్టర్ సామాన్లను ధ్వంసం చేసిన దుండగులు



కూడేరు, డిసెంబర్ 30 (అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని జల్లిపల్లి గ్రామంలో సాధు శ్రీనివాసులు అనే రైతు ద్రాక్ష తోటను సాగుకు కోసం మందులు పిచికారి కోసం ఉపయోగిస్తున్న "కోబోటో" ట్రాక్టర్ పరికరాలైన జాయింట్ యాక్షల్, మరియు ట్రాక్టర్ బ్యాటరీ వైరింగ్, లైట్లను సోమవారం రోజు దుండగులు ధ్వంసం చేశారు. దాంతో రైతుకు ఆర్థిక నష్టం వాటిలినట్లు రైతు వాపోయారు

## కదిరి ఇజితిమా కార్యక్రమంలో పాల్గొన్న కోటిగంటి హుస్సేన్ పీరా



తాడిపత్రి, డిసెంబర్ 30 (అనంత ప్రభ)
కదిరి నియోజవర్గం కదిరి పట్టణంలో 27/12/25,,,,,28/12/25 రెండు రోజులపాటు ఇజితిమా మహా కార్యక్రమాలో పాల్గొన్న నూర్ భాషా ముస్లిం (దూదేకుల) సేవా సంఘం అధ్యక్షులు (దూదేకుల) కోటిగంటి హుస్సేన్ పీరా, గౌరవాధ్యక్షులు కోటేగంటి నబి రసూల్, గౌరవ సలహాదారుడు జి నయుమ్ (పద్మ వాణి హై స్కూల్), మరియు అబ్దుల్, రజాక్ ,షేక్షావలి ,మస్తాన్, దస్తగిరి , హాజీ వలి, నూర్ భాషా, ఇబ్రహీం మౌలానా లు ఇమాము లు ముస్లిం నూర్ భాషా సభ్యులు
లక్ష మంది పైనే నూర్ భాయ్ ముస్లింలు అన్ని జిల్లాల అన్ని నియోజవర్గాల అన్ని చుట్టుపక్కల గ్రామాల ముస్లిం నూర్ భాషలు పాల్గొన్నారు

## ఆదోని మండల కపటి గ్రామంలో త్రాగునీరు సమస్యలు తగ్గినట్టే



ఆదోని, డిసెంబర్ 30 (అనంత ప్రభ)
కపటి గ్రామ అభివృద్ధి ఎక్కడ అభివృద్ధి చేయాలో తెలుసుకోవాలని ప్రభుత్వం ఇదే కపటి గ్రామంలో కూడా జల జీవన్ మిషన్ ప్రభుత్వం హౌస్ వాల్డ్ టాప్ కనెక్షన్ ప్రతి ఇంటికి వచ్చిన త్రాగునీరు కొళాయి కనెక్షన్ ఇంతవరకు ఉలుకు లేదు పలుకు లేదు పక్కన ఉన్నటువంటి పెసలుబండ గ్రామంలో కూడా జల జీవన్ మిషన్ వారు వినియోగించుకున్నారు కపటి గ్రామంలో పెద్ద ఎత్తున రాజకీయాలను చేస్తున్నారు కానీ జల జీవన్ మిషన్ పథకం వినియోగించుకోలేకపోయారు (అనంత ప్రభ) (ఎఫెక్ట్) డిసెంబర్ 27న త్రాగునీరు ట్యాంకును పురుగులు వంటివి కనిపిస్తున్నాయి అని గ్రామ ప్రజలు తెలియపరిచారు అనంత ప్రభ దినపత్రికలో ప్రచురించాము పంచాయతీ సెక్రెటరీ మేడం గారు గ్రామ సర్పంచ్ వెంటనే స్పందించి డిసెంబర్ 30 వ తారీఖున పెండింగ్ ఉన్నటువంటి పనులను కంప్లీట్ చేయడం జరిగింది గ్రామ ప్రజలు కృషి చందర్.

## అయ్యప్ప స్వామి ఆలయం నిర్మాణానికి స్థలం కేటాయించండి



శింగనమల, డిసెంబర్ 30 (అనంత ప్రభ)

శింగనమల మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి ఆలయం నిర్మాణానికి స్థలం మంజూరు చేయాలనీ శింగనమల అయ్యప్ప స్వామి భక్తమండలి సభ్యులు సోమవారం శింగనమల తహసిల్దార్ శేషారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 5 సంవత్సరముల నుండి అయ్యప్ప ఉత్సవాలు పూజలు మండల దీక్షలు ఘనంగా జరుగుతున్నాయి అని ఆయితే ఇంతవరకు మా గ్రామం లో అయ్యప్ప స్వామి దేవాలయం లేదు కావున ఆలయ నిర్మాణానికి ప్రభుతం తరుపున స్థలం మంజూరు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో శింగనమల అయ్యప్ప భక్తమండలి సభ్యులు.గ్రామస్తులు పాల్గొన్నారు.

## రెవిన్యూకార్యాలయం నందు ఫిజియోతెరిపి కార్యక్రమంయం



అనంతపురం, డిసెంబర్ 30 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఆదేశాల మేరకు జిల్లాలో ప్రతి ఒక గవర్నమెంట్ కార్యాలయం నందు ప్రతి ఉద్యగి తమ తమ ఉద్యోగం చేస్తూ అలసట కు మానసికంగా గురి కాకుండా ప్రతి ఒక్కరుఆరోగ్యం విషయం లో ప్రతి ఒక్కరు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని ప్రతి కార్యాలయం నందు ఇటీవల్లే హైదరాబాద్ నుండి ఫిజిక్స్ గా ప్రతి ఒక్కరు అలవాటుచేసుకోవాలి ఫెజియోతెర్పిస్ట్ వారి ఆరోగ్యం సూత్రాలు పాటించాలని అనంతపురం యం. ఆర్. ఓ. మోహనకుమార్ మరియు తమ సిబ్బంది ఫిజియో తెరిపిస్ట్ సిబ్బంది ఈ కార్యక్రమం లో పాలుగోన్నారు. ఈ సమావేశం లో డూప్యూటీ యం. ఆర్. ఓ. రాజా వి. ఆర్. ఓ లు రెవెన్యూ డిపార్ట్మెంట్ సిబ్బంది మహేష్ కుమార్ మరియు వెంకట్రాంమోహన్ ఈ కార్యక్రమం లో పాలుగోన్నారు.

రెవిన్యూకార్యాలయం నందు ఫిజియోతెరిపి అలవారుచుకోవాలి. యం. ఆర్. ఓ. మోహన్ కుమార్

## వైష్ణవ దేవాలయమును దర్శించుకున్న బిజెపి అధ్యక్షుడు రాజేష్



ఉరవకొండ, డిసెంబర్ 30 (అనంత ప్రభ)

వైకుంత ఏకాదశి పార్వదినం సందర్బంగా వజ్రకరూరు మండలం గుళ్యాపల్యం వైష్ణవ దేవాలయలను బీజేపీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ మంగళవారం దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో వజ్రకరూరు మండలం బీజేపీ నాయకులు జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు శివ, జిల్లా ట్రెజరర్ అయ్యన్న, జిల్లా ఐటీ కన్వీనర్ భీమశేఖర్ పాల్గొన్నారు.

## శింగనమలలో ముక్కోటి సంబరం వైకుంఠ ద్వారం గుండా శ్రీ చెన్నకేశవ స్వామి దర్శనం



శింగనమల, డిసెంబర్ 30 (అనంత ప్రభ)

శింగనమలలో పురాతనం దేవాలయం వెలసిన శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం మంగళవారం వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులతో కిక్కిరిసిపోయింది. ఏడాదికి ఒకసారి మాత్రమే లభించే వైకుంఠ ద్వార (ఉత్తర ద్వార) దర్శనం కోసం వేకువజాము నుంచే భక్తులు భారీగా తరలివచ్చారు.

వైభవంగా ప్రత్యేక పూజలు

బ్రాహ్మీ ముహూర్తంలోనే అర్చకులు స్వామివారికి సుప్రభాత సేవ, అభిషేకం, విశేష అర్చనలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించి, ఆలయ ఉత్తర భాగంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వైకుంఠ ద్వారం వద్ద కొలువుదీర్చారు.

భక్తుల కోలాహలం

గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన భక్తులు “గోవిందా.. గోవిందా..” అనే నామస్మరణతో ఆలయ ప్రాంగణాన్ని మారుమోగించారు. వైకుంఠ ద్వారం గుండా స్వామివారిని దర్శించుకోవడం వల్ల మోక్షం సిద్ధిస్తుందని భక్తుల నమ్మకం. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు మరియు ఏర్పాటు చేశారు.

ప్రధాన ఘట్టాలు:

ఉత్తర ద్వార దర్శనం: తెల్లవారుజామున 4:30 గంటల నుంచి భక్తులకు దర్శనం కల్పించారు.

తీర్థ ప్రసాద వితరణ: దర్శనం అనంతరం భక్తులకు ఆలయ మర్యాదలతో తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

ఆలయ ప్రాంగణంలో అన్నదాన ప్రసాదం ఏర్పాటు చేశారు. సంకీర్తనలు నిర్వహించి ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు

## ఉత్తర ద్వారం ద్వారా ప్రవేశించి వేంకటేశ్వరునీ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,



పుట్టపర్తి, డిసెంబర్ 30 (అనంత ప్రభ)

పుట్టపర్తి మండలం వెంకట గారి పల్లి గ్రామంలో వెలిసిన వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం వైకుంత ఏకాదశి సందర్భంగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు .

ఈ సందర్భంగా గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పల్లె సింధూర కు అపూర్వ స్వాగతం పలికారు.ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యేకి తీర్థప్రసాదాలు అందజేశారు.అంతకు ముందు

ఆలయ ఉత్తర ద్వారం గుండా ప్రవేశించి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. దేవాలయంలో ఎమ్మెల్యేకి పూజారులు మంత్రోచ్చరణాల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

అనంతరం వైకుంత ఏకాదశి సందర్భంగా దేవాలయ నిర్వాహకులు భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అక్కడికి విచ్చేసిన భక్తులను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు సింగల్ విండో అధ్యక్షులు శ్రీరామ్ రెడ్డి పుల్లప్ప, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉత్తమ కార్యకర్త ప్రశంసా పత్రాలపంపిణీ



అనంతపురం, డిసెంబర్ 30 (అనంత ప్రభ)

కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి మేము అక్రమ కేసులు పెట్టి ఉంటే.. ఈరోజు ఒక్క వైసీపీ నాయకుడు కూడా బయట ఉండేవారు కాదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయంలో ఇవాళ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్లస్టర్, యూనిట్ మరియు బూత్ ఇన్చార్జులకు ఉత్తమ కార్యకర్త ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ మాకు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలే టార్గెట్ అని.. 50 డివిజన్లు, నాలుగు పంచాయతీలు మనమే విజయం సాధిస్తామన్నారు. అనంతపురం నగరంలోని గుల్జర్ పేట లో తెలుగుదేశం పార్టీ జెండా దిమ్మెను తొలగించడమే కాకుండా సోషల్ మీడియాలో రప్పా రప్పపా అంటూ కామెంట్స్ పెడతారా అంటూ ఆయన తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడ వైసిపి నాయకులు, కార్యకర్తలు, కార్పొరేటర్లు ఒక వీధి రౌడీల్లా పోలీసులపై దూషణలకు దిగారన్నారు. మేము మీ లాగా రౌడీయిజం చేయాలనుకుంటే ఒక్క క్షణం పట్టదన్నారు. నారాయణపురం పంచాయతీలో భూమి కబ్జా అంటూ వస్తున్న వార్తల మీద ఎమ్మెల్యే దగ్గుపాటి క్లారిటీ ఇచ్చారు.. వాస్తవంగా ఇక్కడ 2006లోని వెంచర్ వేశారని అప్పట్లో కొంత స్థలాన్ని పంచాయతీకి కేటాయించారని.. ఇందుకు సంబంధించిన పత్రాలు కూడా ఉన్నాయన్నారు.

## డిసెంబర్ నెల పింఛన్లు 31వ తేదీనే పంపిణీ ఎంపీడీవో భాస్కర్



శింగనమల, డిసెంబర్ 30 (అనంత ప్రభ)

జనవరి ఒకటో తేదీ నూతన సంవత్సర సందర్భంగా వృద్ధాప్య, దివ్యాంగులకు.వితంతు తదితర సామాజిక పెన్షన్లు ఈనెల 31వ తేదీనే పంపిణీ చేయాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయని మండలంలోని పంచాయితీ కార్యదర్శులు , వెల్ఫేర్ అసిస్టెంట్లు 30వ తేదీనే బ్యాంకులో డబ్బులు డ్రా చేసుకోని డిసెంబర్ 31వ తేదీని లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేయాలని ఎంపీడీవో భాస్కర్ ప్రకటనలో తెలిపారు..

## తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా బాధ్యతలు స్వీకరించిన పూల నాగరాజు, శ్రీధర్ చౌదరి



అనంతపురం, డిసెంబర్ 30 (అనంత ప్రభ)

అనంతపురం నేడు జిల్లా పార్టీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరణ

కార్యక్రమంలో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు

పెద్ద ఎత్తున హాజరైన పార్టీ నాయకులు, కార్యకర్తలు

ముందుగా పార్టీ కార్యాలయంలో ప్రత్యేక పూజలు చేసిన పూల నాగరాజు దంపతులు

అనంతరం సంతకం చేసి అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరణ

పూల నాగరాజు గారికి బాధ్యతలు అప్పజెప్పిన వెంకటశివుడు యాదవ్

పూల నాగరాజు గారికి, శ్రీధర్ చౌదరి గారికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు, ఇతర నాయకులు

బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొట్టమొదటిగా నూతన జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఏర్పాటు కోసం తొలి సంతకం చేసిన పూల నాగరాజు గారు

నూతన కార్యాలయం ఏర్పాటుకు స్థలం కావాలని కలెక్టర్ ను కోరనున్న నాగరాజు










# వేసవిలో తియ్యటి పండ్లతో టేస్టీ ఐస్ క్రీములు ఇంట్లోనే చేసేయండిలా

వెనిల్లా, చాకొలెట్, బట్టర్ స్కాచ్... ఇలా రకరకాల ఐస్ క్రీములు బయట దొరుకుతాయి కదా, ఎప్పుడూ వాటినే తింటే బోరింగ్. ఇంట్లోనే తాజా పండ్లు ఐస్ క్రీములు తయారుచేసుకోండి. ఆరోగ్యకరం కూడా. మామిడి, కివీ, పుచ్చకాయలతో మూడు రకాల ఐస్ క్రీములు తయారు చేసుకోవచ్చు.

మ్యాంగో ఐస్ క్రీమ్

కావాల్సిన పదార్థాలు

కొబ్బరిపాలు - అరలీటరు
మామిడి పండు - ఒకటి
వెనిల్లా ఎసెన్స్ - ఒక స్పూను
మాపుల్ సిరప్ - అరకప్పు

తయారీ ఇలా

మామిడి పండ్లు గుజ్జును మిక్సీలో వేసి మెత్తగా చేసుకోవాలి. దాన్ని తీసి ఒక గిన్నెలో వేయాలి. కొబ్బరిపాలు, వెనిల్లా ఎసెన్స్ వేసి బ్లెండర్లో బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని మామిడి పండ్లు గుజ్జున గిన్నెలో వేసి బాగా గిలక్కొట్టాలి. మాపుల్ సిరప్‌ను కూడా మామిడి గుజ్జులో వేసి బాగా కలపాలి. ఐస్ క్రీమ్ మౌల్డ్ లో వీటిని వేయాలి. నాలుగ్గంటల పాటూ ఫ్రీజర్లో ఉంచితే మ్యాంగ్ ఐస్ క్రీమ్ రెడీ అయిపోతుంది.

............................................

వాటర్ మెలన్ ఐస్ క్రీము

కావాల్సిన పదార్థాలు

పుచ్చకాయ - అర ముక్క
నిమ్మరసం - రెండు స్పూన్లు
చక్కెర - రుచికి సరిపడా

తయారీ ఇలా

పుచ్చకాయ గింజలను తీసి ముక్కలుగా చేసుకోవాలి. బ్లెండర్లో వేసి గుజ్జులా చేసుకోవాలి. ఆ గుజ్జును ఒక గిన్నెలో వేయాలి. ఆ గిన్నెలో చక్కెర పొడి, నిమ్మరసం కూడా వేసి బాగా కలపాలి. ఆ మిశ్రమాన్ని ఐస్ క్రీమ్ మౌల్డ్‌లో వేసి ఫ్రీజర్లో పెట్టాలి. నాలుగ్గంటల తరువాత తీసి చూస్తే ఐస్ క్రీమ్ రెడీ.

..................

కివీ ఐస్ క్రీమ్

కావాల్సిన పదార్థాలు

కివీ పండ్లు -నాలుగు
చక్కెర - పావు కప్పు
క్రీమ్ - మూడు కప్పులు
వెనిల్లా ఎసెన్స్ - అర స్పూను

తయారీ ఇలా

కివీ పండ్ల బయటి పొరను తీసేసి చిన్న ముక్కలుగా కోసుకోవాలి. వాటిని మిక్సీలో వేసి మెత్తటి పేస్టులా చేసుకోవాలి. ఒక గిన్నెలో చక్కెర, క్రీమ్, వెనిల్లా ఎసెన్స్ వేసి బాగా కలపాలి. హ్యాండ్ బ్లెండర్ తో బాగా విస్క్ చేయాలి. ఇప్పుడు దానిలో ముందుగు చేసి పెట్టుకున్న పేస్టును కలపాలి. బాగా కలిపాక ఒక ట్రేలో వేయాలి. ఆ ట్రేను ఫ్రీజర్లో ఏడు నుంచి ఎనిమిది గంటల పాటూ ఉంచితే కివీ ఐస్ క్రీమ్ రెడీ అయినట్టే.



## ఈ లడ్డూ రోజుకోకటి తిన్నారంటే మీ సమస్యలన్నీ దూరం

మహిళలు ఆలివ్ విత్తనాలు ఎందుకు తినాలి?

ఆలివ్ గింజల్లో ఫైబర్, ప్రోటీన్ పుష్కలంగా ఉంటాయి. గ్రెలిన్ అని పిలిచే ఆకలి హార్మోన్లను అణచివేసేందుకు సహాయపడతాయి. సంతృప్తిని కలిగిస్తాయి. ఈ విత్తనఆలౌ తీసుకోవడం వల్ల జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. జీవక్రియ, మలబద్ధకం సమస్యకి చికిత్సలో సహాయపడతాయి. ఆలివ్ విత్తనాలు తీసుకుంటే మహిళల ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి.

ఆలివ్ లడ్డూలు

మహిళలు ప్రతిరోజు ఒక ఆలివ్ విత్తనాలతో చేసిన లడ్డూ తింటే మంచిది. రక్తహీనత సమస్య నుంచి బయట పడొచ్చు. ఈ లడ్డుని ఇంట్లోనే చాలా సులభంగా తయారు చేసుకోవచ్చు.

కావాల్సిన పదార్థాలు, ఆలివ్ విత్తనాలు- ఒక కప్పు

తురిమిన కొబ్బరి- అరకప్పు, యాలకుల పొడి- అర టీ స్పూన్

బెల్లం పొడి- పావు టీ స్పూన్, బాదం రేకులు- జీడిపప్పు- అర కప్పు

తయారీ విధానం


ఆలివ్ విత్తనాలు నీటిలో బాగా నానబెట్టుకోవాలి. తర్వాత ఒక పాన్ తీసుకుని అందులో నానబెట్టిన ఆలివ్ గింజలు, బెల్లం, కొబ్బరి వేసి బాగా కలపాలి. మీడియం మంట మీద వాటిని ఉడికించుకోవాలి. అందులో తరిగి పెట్టుకన్న జీడిపప్పు, బాదం వేసుకుని కలుపుకోవాలి. చల్లారిన తర్వాత లడ్డూలు మాదిరిగా చిన్న చిన్న ఉండలు చేసుకోవాలి. అంతే చాలా సింపుల్ టేస్టీ గా ఉండే ఆలివ్ విత్తనాల లడ్డూలు రెడీ అయిపోయినట్టే. వీటిని ఒక గాలి చొరబడని కంటైనర్ లో పెట్టుకుని ఫ్రిజ్ లో నిల్వ చేసుకోవచ్చు.

AP 4PG 31 12 2025 wednesday qxp_Layout 1 30-12-2025 11:14 PM Page 4



# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మొటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యురిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు. పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిసన్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీపురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటీకి.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ట్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యురిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com